క్లుప్తంగా

ఉత్తమ నటుడి అవార్డు అందుకున్న 'వంగపల్లి'



జనగామ: ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఉత్తమ సినీ నటుడి అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో శ్రీ జగన్మాత రేణుక చారిటబుల్ ట్రస్ట్ (ఎస్‌జేఆర్ ఫౌండేషన్) వ్యవస్థాపక చైర్మన్లు సామ శ్రీధర్ గుప్తా, పంజాల వెంకట్ గౌడ్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, భక్తులు, తదితరులు పాల్గొని అంజయ్యస్వామిని అభినందించారు.

సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

చిల్పూరు: యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, అందుకు తన పూర్తి సహాయ, సహకారాలు ఉంటాయని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆదివారం యూత్ నాయకులు నారగోని రాజు, రవిచంద్రల ఆధ్వర్యంలో సభ్యులు ఎస్సైని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ నాయకులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడారు. పోలీసులకు యూత్ సభ్యుల సహకారం ఎంతో అవసరమన్నారు. క్రీడలపై ఉత్సాహం ఉన్న వారిని గుర్తించి అన్ని గ్రామాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తానన్నారు. యువత వ్యసనాలకు బానిస కావొద్దని అన్నారు. మాలోత్ ఠాకూర్, సాంబరాజు, కనుకరాజు, ఎల్లయ్య, యాదగిరి, చందర్‌రాజు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమష్టిగా పని చేయాలి



బచ్చన్నపేట: మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బసిరెడ్డిపల్లి, ఆలింపూర్, పడమటికేశవాపూర్ తదితర గ్రామాల్లో ఆయన పర్యటించి యూత్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల యూత్ అధ్యక్షుడిగా అందరితో కలిసి పనిచేసే ఎద్దు హరీష్‌ను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మాసపేట రవీందర్‌రెడ్డి, జంగిటి విధ్యానాథ్, ఆరుగొండ పరశురాములు, చల్ల సంతోష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, జ్యోతి భాస్కర్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిప్రదక్షిణకు తరలిన భక్తులు



జనగామ: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో స్వాతి నక్షత్రం పురస్కరించుకుని ఆదివారం జరిగిన గిరిప్రదక్షిణకు జనగామ నుంచి భక్తులు తరలి వెళ్లారు. తెల్లవారుజాము 4 గంటలకు జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ర్యాలీగా బయలు దేరారు. గుట్ట మెట్ల మార్గంలో లక్ష్మీనర్సింహస్వామి సన్నిధిలో దీపం వెలిగించి గిరిప్రదక్షిణ ప్రారంభించారు. ఉదయం 5.37 నిమిషాల వరకు ప్రదక్షిణ పూర్తి చేసుకుని కాలినడకన కొండపైకి వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. భక్తులు ధర్మపురి శ్రీనివాస్, చింత కింది మల్లేష్, ఆలేటి సిద్దిరాములు, వేణు, నేతి ఉపేందర్, పులిగిల్ల శివ, వడ్ల కొండ శివ, రఘుఠాకూర్, సుంచు శ్రీకాంత్, చింటు, పాండు, శ్రీనివాస్‌రెడ్డి, మంగ సత్యం, అశోక్ తదితరులు ఉన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం



రఘునాథపల్లి: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మండలంలోని నిడిగొండ వద్ద స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై డి.నరేష్ తెలిపారు. ఆదివారం నిడిగొండ బస్టాండ్ వద్ద పెట్రోలింగ్ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌గౌడ్, కానిస్టేబుల్ ఎం.యుగంధర్ కంచనపల్లి నుంచి జనగామ వైపు వెళ్తున్న ఆటో ట్రాలీని ఆపారు. ట్రాలీలో ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఆటో ట్రాలీని సీజ్ చేసి బియ్యం తరలిస్తున్న రాజుపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన ముడావత్ రవిపై కేసు నమోదు చేశామని తెలిపారు. పట్టుకున్న బియ్యం విలువ రూ.9 వేలు ఉంటుందన్నారు. రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసినా, విక్రయించినా చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.

మలుపు.. ప్రమాదాలకు నెలవు

- వంతెనపై రెయిలింగ్ లేక తరచూ ప్రమాదాలు



రెయిలింగ్ లేకుండా ఉన్న వంతెన మలుపు, (ఇన్‌సెట్‌లో) మిషన్ భగీరథ పైపులైన్

దేవరుప్పుల: మండల కేంద్రంలోని వాగుపై ఉన్న వంతెన మలుపు ప్రమాదాలకు నెలువుగా మారడంతో వాహనదారులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వెళ్తున్నారు. దేవరుప్పుల వాగుపై గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వంతెన నిర్మించారు. ఈ క్రమంలోనే వంతెన మలుపు వద్ద ప్రమాదాలను నివారించేందుకు సరైన రెయిలింగ్ లేకపోవడంతోపాటు ఇటీవల వంతెన అంచుకు ఆనుకొని మిషన్ భగీరథ పైపులైన్ వేశారు. దీంతో మలుపు వద్ద వాహనదారులు ఎదురెదురుగా తారసపడడంతో అదుపుతప్పి 30ఫీట్ల లోతున పలువురి పడి తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. సంబంధిత అధికారులు సత్వరమే మలుపు వద్ద యుద్ధప్రాతిపదికన రెయిలింగ్ ఏర్పాటు చేయకుంటే వాహనదారుల ప్రాణాలు గాలిలో కలిసేలా ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడలను ప్రారంభిస్తున్న శ్రీనివాస్

జనగామ: క్రీడలతో దేహధారుడ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలో 11,12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5వేలు 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగ యుగందర్, రెండో బహుమతి రూ. 2వేలు 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎనగందుల వెంకటేష్ అందిస్తారని అన్నారు.నాయకులు శ్రీరాం శ్రీనివాస్, బొంతపల్లి నాగరాజు, బిర్రు సత్యనారాయణ, సమ్మయ్య, శ్రీను, శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ప్రభాకర్



రాజయ్య

లింగాలఘణపురం: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వజ్ర య్య, జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీహరి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు గణేశ్ అధ్వర్యంలో నిర్వహించారు. ప్రా థమిక పాఠశాలల్లో పీఎస్‌హెచ్ పోస్టులు మంజూరు చేసి బీఈడీ, డీఈడీ కలిగిన ప్రతి ఒక్కరికి సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని, 2023లో బదిలీల్లో జరిగిన లెఫ్ట్ ఓవర్ ఖాళీల్లో తిరిగి ఆర్డర్లు ఇవ్వాలన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్‌లో 20 ఏళ్లుగా ఆగిపోయిన పదో న్నతులు కల్పించాలని, మన ఊరు–మనబడిలో అర్ధాతరంగా నిలిచిపోయిన పెండింగ్ పనులు ప్రత్యామ్నాయ మార్గాలతో పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ అధ్యక్షుడిగా ప్రభాకర్

టీపీటీఎఫ్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా మాచర్ల ప్రభాకర్, (కళ్లెం), ప్రధాన కార్యదర్శిగా రాజయ్య (చీటూరు), కార్యదర్శులుగా శ్రీనివాసాచారి (కుందారం), సత్యనారా యణ (కళ్లెం), భాస్కర్ (కుందారం), జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రాములు (లింగాలఘణపురం), మధుసూధన్‌రెడ్డి (కొత్తపల్లి), ఆడిట్ కమిటీ కన్వీనర్ నర్సింహ్మారావు, శ్రీనివాసు బాబు, అకాడమిక్ కమి టీ కన్వీనర్లుగా ఉప్పలయ్య, తిరుపతయ్య, కార్యవర్గ సభ్యులుగా వీరయ్య, జోతిర్మయి, నరేందర్‌లను ఎన్నుకున్నారు.

గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా



ఎమ్మెల్యే కడియం శ్రీహరితో నాయకులు

చిల్పూరు: శ్రీపతిపల్లి గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని శ్రీపతిపల్లి కాంగ్రెస్ గ్రామ నాయకులు ఆదివారం రంగు రమేష్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృషికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సురేష్, నాయకులు ఎడవెల్లి మల్లారెడ్డి, కేశిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, కొయ్యడ రాందాసు, గొంగిడి కృష్ణమూర్తి, గుగులోతు రాజు, కావటి రాజు, సురేష్, నాగరాజు, మోతె మహేష్ ఉన్నారు.

రచ్చబండ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న గ్రామపెద్దలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో దాతల సహకారంతో గ్రామపంచాయతీకి చెందిన స్థలంలో రచ్చబండ నిర్మాణం కోసం ఆదివారం భూమిపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. దాతలు అందించిన దాదాపు రూ.1.50లక్షలతో రచ్చబండ నిర్మాణం చేయనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. గ్రామంలో ఏదైనా పంచాయతీలు, చిన్న సమావేశాలకు ప్రజలకు అనువుగా రచ్చబండ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. పూజారి గణపతిశాస్త్రి, గ్రామపెద్దలు కందుల గట్టయ్య, కాసాని బొందయ్య, పవన్, రాగుల రవి, మాజీ సర్పంచ్‌లు కందుల శ్రీలతశ్రీను, బత్తిని దశరథం, రాజు తదితరులు పాల్గొన్నారు.

కారు–బైక్ ఢీ..

- ఇద్దరికి గాయాలు

జనగామ: పట్టణంలోని ఫ్లైఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలానికి చెందిన ఐదురుగు యువకులు జిల్లా కేంద్రంలో వివాహ వేడకలకు హాజరయ్యారు. యువకులు కారులో సిద్దిపేట నుంచి ఆర్టీసీ చౌరస్తాకు వచ్చే క్రమంలో ఫ్లైఓవర్‌పై ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌పై ఉన్న పట్టణానికి చెందిన ఇద్దరి వ్యక్తులకు గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన కారు అక్కడ నుంచి తప్పించుకుని రైల్వేస్టేషన్ వైపు వెళ్లింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా అమ్మబావి సమీపంలో కారును పట్టుకుని, అందులోని వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, పోలీసులు, స్థానికులు వెంటనే జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి క్షతగాత్రులను తరలించగా వైద్యులు చికిత్సనందిస్తున్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికే 'పొలంబాట'

చిల్పూరు: రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ట్రాన్స్‌కో అధికారుల పొలంబాట అని రాజవరం సబ్‌డివిజనల్ ఏఈ రమేశ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని తీగలతండా గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాల్లో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ విద్యుత్ మోటార్ స్టార్టర్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని రైతులకు సూచించారు. మెరుగైన విద్యుత్ సేవలు పొందేందుకు విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో తెలియజేయాలన్నారు. లైన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, జేఎల్‌ఎంలు తంగళ్లపల్లి విజయ్‌కుమార్, అశోక్, సురేష్, భూక్య విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంతో హర్షం

జఫర్‌గఢ్: ఏడాదిన్నరగా అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో పూర్తికావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గాంధీ సెంటర్ నుంచి స్టేషన్‌ఘన్‌పూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి వరకు చేపట్టాల్సిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఓ వ్యక్తి అడ్డుకోవడంతో నిలిచిపోయాయి. కాగా, ఇటీవల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని విజ్ఞప్తి చేశారు. కాగా, ఆయన స్పందించి అధికారులను రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. దీంతో ఆదివారం రోడ్డు పనులను అధికారులు పూర్తి చేయించారు.

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

దేవరుప్పుల: పేదలకు అండగా సీఎం సహాయనిధి దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ నల్లకుంట తండా అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని నల్లకుంటతండాలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును లబ్ధిదారురాలు విజయకు ఆయన అందజేశారు. బానోత్ వెంకన్న, భాస్కర్, మంగ్య, సక్రు, మోహన్, శంకర్, మల్లేష్, మంజ్య ఉన్నారు.

సీఐకి సన్మానం



జనగామ: స్థానిక సీఐ దామోదర్‌రెడ్డిని ఆదివారం మున్సిపల్ మాజీ చైర్మన్ వేముల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఉడత రవి యాదవ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య తదితరులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. రామగళ్ల బాల సోమయ్య, యాసారపు పర్శరాములు, నాంపల్లి అశోక్, చాపల సమ్మయ్య, శ్యామల పరమేష్, కాసాని శ్రీరాములు యాదవ్ , మోటి మల్లేష్‌ఉన్నారు.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలి



చిల్పూరు: రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తూ వారికి చేదోడు, వాదోడుగా ఉండాలని కుక్కనూరుపల్లి (గజ్వేల్) ఎస్సై పండుగ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన కుందేళ్ల శ్రీకాంత్ శ్రీవెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపును ఏర్పాటు చేయగా ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నారగోని రవిచంద్ర, జంగిటి కుమార్, సురేష్, అరుణ్, రావన్ పాల్గొన్నారు.

పోలీస్ కళాజాతా

చిల్పూరు: వరంగల్ సీపీ ఆదేశాల మేరకు మండలంలోని లింగంపల్లిలో ఆదివారం పోలీసులు కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడి బంగారు భవిష్యత్‌ను కోల్పోవద్దన్నారు. ఏఎస్సై జయకుమార్, ఏదునూరి రవీందర్, గొడుగు రవి, కండ్లకోలు బాలరాజు, కొయ్యడ సత్తయ్య పాల్గొన్నారు.

జాతిపితకు బీజేపీ నాయకుల నివాళి



స్టేషన్‌ఘన్‌పూర్: నివాళులర్పిస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ 112వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో సూచించిన విధంగా దేశవ్యాప్తంగా హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలు పండుగలా జరుపుకుంటున్నారన్నారు. బీజేపీ నాయకులు గోనెల శ్రీను, రాజునాయక్, బూర్ల విష్ణు, రడపాక ప్రదీప్, రాజేష్‌రెడ్డి, తాళ్ళపెల్లి శ్రీనివాస్, రాజేష్, వంశీ, సందీప్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా

చిల్పూరు: దేశస్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ పూల మాలలతో నివాళులర్పించాలని పార్టీ పిలుపుమేరకు మండల బీజేవైఎం అధ్యక్షుడు తోట రంజిత్ ఆధ్వర్యంలో ఆదివారం హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్, పెండ్యాల దిలీప్, ముక్కెర శ్రవణ్, వెలిశాల శ్రీనివాస్, శైలేష్‌గౌడ్, దామెర ప్రశాంత్, తోట శ్రీనివాస్, పాలబోయిన జోగులు, మారబోయిన రమేష్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు త్యాగలు మరువలేనివని బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాల వద్ద పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. మోడెం అరవింద్‌గౌడ్, గోదారి సాయిరాం, మారపల్లి రవి, అబ్బరబోయిన యాకస్వామి, సింగారపు లింగమూర్తి, కుంభం చంద్రమౌళి పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



స్టేషన్‌ఘన్‌పూర్: బోనాలతో మహిళలు



పాలకుర్తి: వావిలాలలో..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లిలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లికి, రేణుకా ఎల్లమ్మకు ఆదివారం బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ముందుగా పెద్దమ్మతల్లి గుడి కమిటీ బాధ్యులు, ముదిరాజ్ కులపెద్దల ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లి దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు పసుపు, కుంకుమ, బెల్లంసాకం, బోనాలతో పెద్దమ్మతల్లి దేవాలయానికి చేరుకుని అమ్మవార్లకు నైవేద్యం, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. పెద్దమ్మతల్లి బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మత్స్యపారిశ్రామిక సొసైటీ చైర్మన్ బూర్ల శంకర్, పెద్దమ్మతల్లి గుడిచైర్మన్ నీల వెంకటేశ్వర్లు, కుల పెద్దలు చెన్నూరి వెంకటేశ్వర్లు, బూర్ల ఉప్పలయ్య, కొండ రాజయ్య, చిక్కుడు రమేష్, సంకెళ్ళ రవి, కొండ వేణు, సీహెచ్.వేణు, వెయ్యి సోమయ్య, అలుగు సమ్మయ్య, తిరుపతి పాల్గొన్నారు.

పాలకుర్తి మండలంలో..

పాలకుర్తి/పాలకుర్తి టౌన్: మండలంలోని పలు గ్రామాల్లో బోనాల పండుగ గ్రామస్తులు నిర్వహించుకున్నారు. దర్దేపల్లి గ్రామంలో దండెమ్మ బోనాలు, వావిలాల, పాలకుర్తి, ఇరవెన్ను గ్రామాల్లో గ్రామదేవతలకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించారు.

సంక్షిప్త సమాచారం

13న మండల కేంద్రంలో బోనాలు

కొడకండ్ల: ఈ నెల 13వ తేదీ మంగళవారం మండలకేంద్రలో బోనాల పండుగను నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర(బెస్త) సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. మండలకేంద్ర ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ కాలభైరవ స్వామి, ముత్యాలమ్మల బోనాల ఉత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ దేవతల కృపకు పాత్రులు కావాలని సంఘం కోరింది.

నేడు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేడు (సోమవారం) పంపిణీ చేయనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలంలోని కొడవటూర్ రోడ్డులోని శ్రీనిధి ఫంక్షన్ హాల్‌లో పంపిణీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు క్రీడా పోటీలు

బచ్చన్నపేట: మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు క్రీడా పోటీలను నేడు (సోమవారం) నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మల్లికార్జున్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, పాత్రికేయులకు స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో క్రీడలు జరుగుతాయని చెప్పారు. పోటీల అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులను ఈ నెల 15న అందించనున్నట్లు పేర్కొన్నారు. జట్లను ఎంపిక చేసి పేర్లు అందించాలని కోరారు.

ఎన్నిక



బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ గ్రామ రజక సంఘం అధ్యక్షుడిగా మిన్నలాపురం జలేందర్ ఎన్నికయ్యానారు. ఈ మేరకు ఆదివారం గ్రామ కులస్తులు జలేందర్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జలేందర్ మాట్లాడుతూ రజకుల సమస్యల పరిష్కారం కోసం ముందంజలో ఉంటానని, వారి హక్కుల సాధనకు పాటుపడుతానని తెలిపారు. యువజన నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి

బచ్చన్నపేట: ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్సై కంకల సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపొద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులను నమోదు చేస్తామని తెలిపారు. కానిస్టేబుళ్లు అనిల్, రాకేష్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో 2002-03 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు



సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

జనగామ: రెండు దశాబ్దాల స్నేహంలో మరువలేని జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఆదివారం పట్టణంలోని ఏబీవీ ఎయిడెట్ హైస్కూల్‌కు చెందిన 2002–03 పదో తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థులు హెచ్‌ఎం శోభాకిరణ్ అధ్యక్షతన ఆదివారం సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని కష్టసుఖాలను పంచుకున్నారు. పాఠాలు నేర్పిన నాటి ఉపాధ్యాయులు రవీందర్, రోజారమణి, విమలాదేవి, రవీందర్‌రెడ్డి, రాజారత్నం, వేణుమనోహర్, రత్నమాల తదితరులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో..

పట్టణంలోని గాయత్రీ ఫంక్షన్ హాల్‌లో శ్రీవాణి విద్యాలయం 1995–96 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్కూల్ హెచ్‌ఎం మోతె సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఉపాధ్యాయులు కాదిర్, నాగభూషణం, పర్శరాములు, స్వరూపారాణి, చందర్, అఫ్సర్, సురేష్, యాదగిరిలను పూర్వవిద్యార్థులు ఘనంగా సత్కరించారు. చిన్నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివకుమార్, కృష్ణవేణి, ప్రశాంత్, సంధ్యారాణి, కిరణ్, అమర్‌నాథ్, నరేందర్, ఆంజనేయలు, ఖలీల్, ఉస్మాన్, మధుసూదన్, పరమేష్, విజయ, శ్రీలత, కిరణ్మయి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న జంగా రాఘవరెడ్డి

దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మండల మాజీ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి తల్లి లచ్చమ్మ మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. కాగా, విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్, ఉస్మానియా జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు ఇప్ప పృథ్వీరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు సింగారపు రమేష్ తదితరులు లచ్చమ్మ మృతదేహానికి వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు వడ్లకొండ తార, కొడకండ్ల మహిళా అధ్యక్షురాలు అందె శ్రీవర్ణ, బీఆర్‌ఎస్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్, చింత రవి, పడమటింటి నర్సింహ, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన అందె పర్శరాములు ఆదివారం ఆకస్మిక మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ బాధిత కుటుంబానికి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.